
# తరలిరాదా వసంతం

గౌరీ కిరుబానందన్



**మెల్లమెల్లగా పైకి వస్తున్న చంద్రుని కాంతి కిరణాలు అలల మీద పడి మెరుస్తున్నాయి. ఆ రోజు పౌర్ణమి అవటం వలన అలలు మరింత ఎత్తుకి ఎగసి పడుతున్నాయి.**

ఎన్నిసార్లు చూసినా తనివితీరని ఆ దృశ్యాన్ని చూస్తూ కూర్చుండి పోయాడు రఘు. వచ్చి చాలా సేపయ్యిందనిపించి వాచ్ చూసుకున్నాడు. రేడియం ముళ్లు 11 గంటలు చూపిస్తున్నవి. ఉదయం ట్రైన్‌కి మద్రాస్ కివెళ్లాలి. కొత్తఉద్యోగం, బాధ్యతలు స్వీకరించాలి అనుకుంటూ లేచాడు. దూరంగా ఒక స్త్రీ వడివడిగా సముద్రం వైపు వెళ్లడం అస్పష్టంగా కన్పించింది. ఆ నడక అతనికి అనుమానాస్పదంగా అనిపించటంతో, పెద్ద అడుగులేస్తూ, ఒక్క ఉదుటున ఆమెని సమీపించాడు. అంతలో ఆమె సముద్రంలో దిగేసింది. చటుక్కున ఆమె భుజాల్ని పట్టి ఇవతలికి లాగేడు. ఆమె మొదట గింజుకున్నా, చివరికి అతని బలమే నెగ్గింది. చేతిని పట్టుకొని ఒడ్డుకు తీసుకొని వచ్చి ఎదురుగా కూర్చున్నాడు.

వెక్కి వెక్కి ఏడుస్తోన్న ఆమెని కొంచెం సేపు ఏడవనిచ్చాడు.

"మీ పేరు?"

"ధారిణి"

"చెప్పండి ! ఎందుకు ఆత్మహత్య చేసుకుందామని అనుకుంటున్నారు?"

మొదట మౌనంగా ఉన్నా తర్వాత నెమ్మదిగా చెప్పింది. "ఈ వయస్సులో ఉండే ఆడపిల్లలకి ఏర్పడే సమస్యే. ప్రేమించిన... కాదు కాదు.. ప్రేమించానని అనుకొన్న మగవాడు మోసం చేసేడు. ఇంకా ఆరునెలల్లో తల్లినయే స్థితిలో వున్నాను. తల్లితండ్రులు చిన్నప్పుడే పోవడం వలన మేనమామ ఇంట్లో పెరిగాను. వాళ్లూ అంతంత మాత్రమే. ఉద్యోగరీత్యా ఈ ఊరికి వచ్చారు. ఇలా జరిగిందని తెలిస్తే అత్తయ్య నన్ను ఇంట్లోకి రానివ్వదు. ఎలా వాళ్లకి ముఖం చూపించను?" మళ్లీ ఏడవ బోయింది.

"ఆపండి. మొదట ఆ ఏడుపు ఆపండి. జరిగిందేదో జరిగిపోయింది. ఆత్మ హత్య వలన మీ పిరికి తనాన్ని రుజువు చేస్తున్నారు" విసుగ్గా అన్నాడు.

"మీకేం? ఇలాంటి సమస్యలు మీకు రావు కాబట్టి, నా పరిస్థితిని అర్థం చేసుకోలేక పోతున్నారు." కోపం ధ్వనించింది ఆమె స్వరంలో.

"సమస్యలు వేరైనా స్పందించే తీరులో ఆడ, మగ అని వేరుపడదు. వచ్చిన సమస్యను తెలివిగా పరిష్కరించుకోవాలే గాని ఇలా పిరికి దానిలా జీవితాన్ని అంతం చేసుకోవటం వలన నీవు బావుకునేదేముంది? నీ ప్రియుడు...అదే నిన్ను ప్రేమించానన్నవాడు, సుబ్బరంగా పెళ్లి చేసుకొని పిల్లల్ని కని జీవితాన్ని అనుభవించగా లేనిది, నీవు మాత్రం ఎందుకు ఆత్మహత్య చేసుకోవాలి?"

"నన్నేం చేయమంటారు?" కొంచెం తేరుకున్న

దానిలా అంది.

డాక్టర్ని కన్‌సల్టు చేసి అబార్షన్ చేయించుకొని, జీవితాన్ని ఫ్రెష్‌గా ప్రారంభించు. ఏ హెల్ప్ అయినా నేను చేయడానికి సిద్ధంగా వున్నాను. ఐ మీన్ ఫైనాన్షియల్‌గా'

"ఆ పని మాత్రం నేను చేయలేను. ఏ తప్పూ చేయని శిశువుని హత్యచేసి నా మానాన్న నేను ఏమీ ఎరగనట్లు జీవితం కొనసాగించలేను."

ఆమె కంఠం రుద్ధమయింది. 'కాని ఆ శిశువుని కని పెంచగలిగే ధైర్యమూ నాకు లేదనే అన్పిస్తోంది." కన్నీటిని అరికట్టలేక మోకాళ్ల మధ్య తలదాచుకుంది.

"సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవడమే కాదు. ఆ నిర్ణయాన్ని అమలు పరచగలిగినప్పుడే జీవితం మన అధీనంలో వుంటుంది. లేకపోతే గాలి వాటుకు ఊగిపోయే రెల్లుగడ్డిలా ఏమాత్రం విలువ లేకుండా అయిపోతుంది. కడుపులోని శిశువుని హత్య చేయడానికి వెనకాడే నీవు ఆత్మహత్యకి ఎలా సిద్ధపడ్డావో నాకర్థం కావటం లేదు. నీ ఆత్మహత్యతో ఆ శిశువూ సజీవ సమాధి అవుతోందన్న సంగతి ఎలా మర్చిపోయావు?" రెట్టించిన కోపంతో అన్నాడు.

సమాధానం చెప్పలేని దానిలా తలవంచుకొన్నది.

కొద్దిసేపు మౌనంగా అలల వైపు చూస్తూ కూర్చున్న రఘు, ఒక నిశ్చయానికి వచ్చిన వాడిలా అన్నాడు. "నీవు నన్ను నమ్మేటట్లయితే ఓ మార్గం చెపుతాను. నీకు సరేనన్పిస్తే ఒప్పుకో. లేకపోతే బలవంతమేమీ లేదు. రేపు నేను మద్రాస్‌కి కొత్త ఉద్యోగంలో చేరడానికి వెళ్తున్నాను. అక్కడ నన్నెరిగినవారు ఎవరూ లేరు. నా భార్య అన్న హోదాలో నీవు నాతో వస్తే, డెలివరీ అయ్యేవరకు నా రక్షణా నీకు ఉంటుంది. పుట్టబోయే శిశువు బాధ్యతను నేను తీసుకొంటాను. ఆ తర్వాత నీవు కొత్తగా జీవితం ప్రారంభించడానికి ఎటువంటి కష్టమూ ఉండదను కొంటాను. సరేనా?"

చివాల్న తలెత్తి చూసింది ధారిణి. అతని కళ్లు నిర్మలంగా, స్వచ్ఛంగా, స్ఫటికంగా వుండే అతని మనసుని ప్రతిఫలిస్తున్నాయి. ఏదో ఒక బలహీనమైన క్షణంలో ఆత్మహత్యకి సిద్ధం అయిందే గాని, బ్రతుకుపై తీపి ఇప్పుడా పనిని చెయ్యనివ్వడం లేదు. అతని మాటల్ని నమ్మడంలో ఆమెకి ఎటువంటి అభ్యంతరమూ కన్పించలేదు.

మౌనంగా తలూపింది.

"రేపు మద్రాస్ వెళ్లే ట్రైన్‌లో నీకోసం టికెట్ రిజర్వు చేయిస్తాను. నేరుగా స్టేషన్‌కి వచ్చేయి. నీకోసం వెయిట్ చేస్తూంటాను.

* * *

మద్రాస్‌లో ట్రైను దిగగానే రఘుని రిసీవ్ చేసుకోవటానికి ఆఫీసర్లు వచ్చేరు. భుజం చుట్టూ

## 2400 కి.మీ.



లావు తగ్గాలనుకుంటున్న సూరయ్య డాక్టర్ని కలిశాడు.

"రోజుకు 8 కి.మీ. చొప్పున 300 రోజులు పరుగు తీస్తే 34 కిలోల బరువు తగ్గుతారు" సలహా ఇచ్చాడు డాక్టరు.

300 రోజుల తర్వాత డాక్టరుగారికి "బరువు తగ్గాను కాని ఒక సమస్య వచ్చింది" అని ఫోను చేశాడు సూరయ్య.

"ఏమిటండీ ఆ సమస్య?"

"నేను మా ఇంటికి 2400 కి.మీ. దూరంలో ఉన్నాను!" అన్నాడు సూరయ్య.

**- సిరిపురపు రామకోటేశ్వరరావు**
(మద్రాసు)

కొంగు కప్పుకొని రఘు వెనక నిలబడిన ధారిణిని చూసి అతని భార్యగా గుర్తించటంలో వాళ్లు ఏమాత్రమూ తటపటాయించలేదు.

"గుడ్ మార్నింగ్ సార్, మీకోసం క్వార్టర్స్ రెడీగా వున్నాయి. సామన్లన్నీ లారీలో వస్తున్నాయా? సామాన్లన్నీ యింట్లో సరిగ్గా అమర్చే పూచీ మాది. మేడమ్ వట్టి మనిషి కూడా కానట్లున్నారు. ఏమాత్రం యిబ్బంది కలగకుండా చూసుకోవాలి మరి." కాస్త వయసు మళ్లిన ఆఫీసర్ అన్నాడు. ఆయన మొదటి కూతురు నిండు చూలాలిగా ఇంట్లో ఉంది. రేపో మాపో డెలివరీ అవవచ్చు.

చెప్పినట్టుగానే రఘు ధారిణికి ఏలోటూ రాకుండా చూసుకొన్నాడు. డాక్టర్ దగ్గర తీసుకెళ్లి చెకప్ చేయించి, మందులు రెగ్యులర్‌గా వాడేటట్లు చూసుకొన్నాడు. సాయంత్రాలలో ఆమెని వాకింగ్‌కి పిల్చుకొని వెళ్లేవాడు. మొదట్లో తూచీ తూచీ మాట్లాడే ధారిణి, అతని మాటల గారడీకి తాను ఆకర్షితురాలవు తున్నట్లు గ్రహించింది. ప్రతి రంగంలో అతనికి వున్న విషయ పరిజ్ఞానం ఆమెకి ఆశ్చర్యం కల్గించింది. కొంతమంది స్వరంలో కమాండింగ్ వుంటుంది. అతని స్వరం మళ్ళీ మళ్ళీ వినాలనిపించే వేణునాదంలా...

ధారిణికి రఘు ప్రత్యేకమైన వ్యక్తిలా కన్పించసాగేడు. అంతవరకు ఆమె ఎరిగి ఉన్న ప్రపంచంలో యింత ఉదాత్తమైన గుణం కలిగివున్న మగవాడు తారసపడలేదు.

చిన్నప్పట్నుంచీ పెరిగిన మేనమామ ఇంట్లో, వెకిలిగా ప్రవర్తించే అత్తయ్య తమ్ముడు. చదువుకునే రోజుల్లో వెంటబడిన రోమియోలు, ఆఖర్న ప్రాణప్రదంలా ప్రేమించాననుకొన్న అతడు. జరిగిన దాంట్లో తన బాధ్యత ఏమాత్రమూ లేదన్నట్లు దులుపుకుని వెళ్లిపోయాడు. ఇన్ని రోజులైనా రఘు తన గతాన్ని తెల్సుకోవటానికి ప్రయత్నించలేదు. అతని గురించి తనకీ ఏమీ తెలియదు. అతని తల్లితండ్రులెవరు? ఒంటరి వాడేనా?...


* * *


"మీకు ఈ గులాబీ రంగుచీర చాలా బాగావుంది. మా అమ్మకీ ఆ రంగంటే చాలా ఇష్టం" అన్నాడు రఘు.

పార్కులో కూర్చుని గడ్డిపరకలు తెంపుతున్న ధారిణి అతని ప్రశంసను స్వీకరిస్తున్నట్లు చిరునవ్వుతో అన్నది-

"ఎప్పుడూ మీ అమ్మగారి సంగతే చెప్తారు. బాగా వంట చేస్తారని, అలా వుంటారని, యిలా వుంటారని - ఒక్కసారి కూడా ఫోటో అయినా చూపించలేదు మీరు. ఊర్లో వుంటారా ఆవిడ? మీ నాన్నగారేం చేస్తుంటారు. ఆయన పేరేమిటి?"

వెంటనే జవాబు చెప్పలేదు రఘు. దూరంగా అస్తమిస్తున్న సూర్యుణ్నే చూస్తూ ఉండిపోయాడు. అతని మౌనాన్ని చూసిన ధారిణికి తను తప్పు చేసిందేమోనని






అనిపించింది.

"మీ స్వవిషయాలు నాతో చెప్పటానికి ఇష్టపడక పోవచ[redacted]మించండి"

అహ.. అలాంటిదేమీ లేదు. ఎలా చెప్పాలా అని ఆలోచిస్తున్నాను. మాటల కోసం వెతుక్కుంటున్న వాడిలా ఆగాడు.

"ఒక విధంగా చెప్పాలంటే మా అమ్మ కథ నీలాంటిదే ధారిణీ! మానసికంగా ఎదగని వయస్సులోనే పక్కింటికి చుట్టపు చూపుగా వచ్చిన వ్యక్తిని ప్రేమించింది. అతనూ తనని ప్రేమిస్తున్నాడని అనుకొంది. ప్రేమకి పర్యవసానం పెళ్లే అని అనుకొన్న ఆమె అతని నిజ స్వరూపాన్ని సరిగ్గా గుర్తించ లేకపోయింది. నెల తప్పిందన్న విషయం తాతయ్యకి తెలియగానే మొదట అమ్మని బాగా కొట్టారట. తర్వాత అమ్మతో వాళ్లింటికి వెళ్లి న్యాయం అడగబోయినప్పుడు అతను ఏమన్నాడో తెలుసా. వాళ్లిద్దరి మధ్య వున్న అనుబంధం 'అన్నా చెల్లెళ్ల లాటిదట. ఆ మాటల్ని విన్న తాతయ్య అక్కడే కూలిపోయాడు. శారీరక సంబంధం పెట్టుకున్న అమ్మాయిని పట్టుకొని చెల్లెల్లాంటిదని అనడం ఎంత దారుణం అంటే, నిజంగా అతనికో చెల్లెలుంటే అతనిక్కాస్త దూరంగానే ఉండాలి. అంత నీచమైన వ్యక్తులున్నారంటే ఆశ్చర్యంగా ఉంది కదూ.

తెల్సిన కుట్టుపని సహాయంతో తన బ్రతుకు కో దారి ఏర్పరచుకొంది. నాకు వివరం తెలిసే వయసు వచ్చాక తన కథను చెప్పింది. అతని పేరేమిటో కూడా తను చెప్పలేదు. నేనూ అడగలేదు. ఐ.ఏ.ఎస్. పరీక్షలకి ప్రిపేరవుతుండగా, ఆమెకి ఒంట్లో బాగాలేదని డాక్టర్ దగ్గరకెళ్లినప్పుడు కాన్సర్ అని తెలిసింది. అడ్వాన్స్‌డ్ స్టేజ్. అప్పుడు కూడా ఆమె ఒకే మాట అన్నది. తనకేదైనా అయినా కూడా నేను పరీక్షలు రాయడం మానకూడదని. పరీక్షలు ముగిసేటప్పుడు అమ్మపోయి నాలుగు రోజులు." అతని కంఠం కాస్త వణికింది.

"ఐ యామ్ సారీ. మిమ్మల్ని బాధ పెట్టానను కొంటాను" అనునయంగా అంది ధారిణి.

"ఇట్సాల్ రైట్ చీకటి పడుతున్నట్లుంది. వెళ్దామా మరి." ధారిణికి చేయూత నివ్వడానికన్నట్లు చేయి చాపాడు. నెలలు నిండటంవలన త్వరగా లేవలేని ధారిణి ఒక చేతిని నేల మీద ఆనించి, మరోచేతిలో అతని చేయి పట్టుకోవాలనుకొంటుండగానే, కడుపులో మెలిక పెట్టినట్లు నొప్పి.

"అమ్మా" పళ్ల బిగువున బాధను భరించడానికి ప్రయత్నించింది.



**గుంజీలు**

"చెప్పకుండా నిన్న రాత్రి సిన్మా చూసి నందుకు వెంటనే వంద గుంజీలు తియ్యి వెధవా..."

"మరో వంద కూడా తీయమంటారా డాడీ...'

'ఎందుకురా గుంజీలు తీయడం మజాకా?!...'

"లేదు డాడీ! ఈ రోజు రాత్రి ఆటకి కూడా టికెట్స్ బుక్ చేశా అందుకని!..."

**- భోగా** (హైదరాబాదు)

"ఏమైంది ధారిణీ! ఎనీ ప్రాబ్లమ్!" కంగారుగా అన్నాడు.

"ఏమీలేదు. కాస్త నెప్పిగా అనిపించింది. అంతే" తనని తాను కుదుట పరుచుకునే ప్రయత్నంలో ఉండగానే, మళ్లీ అదే మెలిక మరింత ఉధృతంగా.

"అమ్మా" వంగిపోయింది.

"ధారిణీ, ఆటో తీసుకొస్తాను. పద హాస్పిటల్ కెళదాం." పరిగెత్తినట్లుగా వెళ్లాడు రఘు.

* * *

డాక్టరు పరీక్షలు ముగించి బయటికి రాగానే.

"డ్యూ డేట్‌కి ఇంకా పది రోజులున్నాయి డాక్టర్. మరి యిపుడిలా..."

అతనికి కంగారుని అర్థం చేసుకొన్న డాక్టర్ చిరునవ్వుతో అన్నది- "మీ అబ్బాయి అన్ని రోజులు ఆగనంటున్నాడు మరి. ఇంకో గంటలో డెలివరీ అయిపోతుందనుకొంటాను. మీరు వెళ్లి ఈ మందులు, ఇంజెక్షన్స్ త్వరగా తీసుకొని రండి" అని ప్రిస్క్రిప్షన్ చేతి కందించింది.

* * *

"కంగ్రాట్స్! మీ మిసెస్‌కి బాబు పుట్టాడు. మీరు లోపలికి వెళ్లి చూసుకోవచ్చు." అభినందిస్తూ అంది డాక్టర్.

బెడ్ మీద ధారిణి పడుకొని వుంది. అలసినట్లుగా కన్పించే ఆ ముఖం. ప్రక్కనే ప్రొత్తిళ్లలో బాబు. అప్పుడే అరవిచ్చిన పువ్వులా తెల్లగా, చిన్ని చిన్ని కాళ్లు చేతులు ఆడిస్తూ బాబునే చూస్తూ వున్నదల్లా అడుగుల చప్పుడికి తల తిప్పి చూసింది.

సంతోషంతో అతని కళ్లు మెరుస్తున్నాయి. "ఎలా వున్నావు ధారిణీ. బాబుకి ఏపేరు పెట్టాలనుకొంటున్నావు?'

అలవాటయిన వాడిలా, నేర్పుగా పొత్తిళ్లలో వున్న బాబుని చేతిలో తీసుకున్నాడు "కనుముక్కు తీరు అంతా నీ పోలికే నన్పిస్తోంది. అపురూపంగా బాబుని హత్తుకున్నాడు.

* * *

నార్మల్ డెలివరీ అవటం వలన నెలరోజులు తిరగకుండానే ధారిణి తేలికగా ఇంటి పనులు చేసుకోవడం మొదలు పెట్టింది. ఆఫీసు నుంచి వచ్చిన రఘు కాఫీ తాగుతూ పత్రికను తిరగేస్తు కూర్చున్నాడు.

"బాబు ఏం చేస్తున్నాడు." ధారిణీ చప్పుడే లేదు.

"ఇప్పుడే నిద్రపోయాడు." మంచం మీద నిద్రపోతున్న బాబుకి దుప్పటిని సరి చేసింది. ఏదో చెప్పాలని, ఆమె తటపటాయించడాన్ని చూసిన రఘు పుస్తకాన్ని టేబుల్ మీద పెట్తూ అన్నాడు.

"ధారిణీ! ఎనీ ప్రాబ్లమ్? నా దగ్గర చెప్పడానికి కూడా సంశయమెందుకు?

మనసులోని మాటని కనిపెట్టినట్లు అతనడగగానే,

ఆమె ఏదో నిశ్చయించుకొన్న దానిలా అన్నది

"ఇన్ని రోజులు నాకు ఆశ్రయం ఇచ్చినందుకు ఎలా కృతజ్ఞతలు చెప్పాలో తెలియటం లేదు. ఏదైనా ఉద్యోగం చూసుకొని నా కాళ్లపై నేను నిలబడాలని అనుకుంటున్నాను." మెల్లగా అయినా స్పష్టంగా అన్నది.

"బాబుని వదిలి పెట్టి నీవు ఉండగలవా ధారిణి?"

హఠాత్తుగా ఆ ప్రశ్న అడగడంతో అదిరిపడింది. తల అడ్డంగా ఊపుతూ అన్నది. "బాబును నేనే పెంచుతాను. ఎలాగైనా ఎన్ని కష్టాలు పడి అయినా సరే."

"చెప్పినంత సులభం కాదది. అవివాహిత అయిన తల్లికి, ఆ కొడుకుకి ఈ లోకంలో ఎటువంటి మర్యాదలు, మన్ననలు, దొరుకుతాయో నీకంటే నాకే బాగా తెలుసు. ఉద్యోగం చూసుకొని నీ కాళ్లపై నీవు నిలబడాలనుకోవటం సరి అయిన ఆలోచనే గానీ, నీ భవిష్యత్తు మాటేమిటి? ఇంత చిన్న వయస్సులో తోడెవరూ లేకుండా ఒంటరిగా ఎందుకు పోరాడాలి? బాబుకి ఏ కొఱత రాకుండా నేను చూసుకుంటాను. సరైన తోడు దొరికితే పెళ్లి చేసుకొని స్థిరపడడం మంచిదని నా అభిప్రాయం" నెమ్మదిగా అన్నాడు.

"బాబులేని జీవితాన్ని ఊహించడం కూడా నాకు సాధ్యపడటం లేదు. అన్నీ మర్చిపోయి కొత్తగా జీవితం ప్రారంభించడానికి నా మనసు ఒప్పుకోవడం లేదు. కానీ ఎన్నాళ్లిలా మీ మీద ఆధారపడి వుంటూ, మీ భవిష్యత్తునూ నాశనం చేస్తూ ఇక్కడ ఉండను?

కళ్లలో తిరిగిన నీరు అతని కంట పడకూడదన్నట్లుగా తలవంచుకొంది.

కిటికీలో నుంచి బయట చూస్తున్న వాడల్లా ఇటు తిరిగేడు.

"నీకభ్యంతరం లేకపోతే, నన్ను నీ భర్తగా స్వీకరించగలవా ధారిణీ? అవసరం లేదు. ఆలోచించుకొనే చెప్పు. నీ ఇప్పటి పరిస్థితిని, అవకాశంగా తీసుకొంటున్నానని అనుకోకు. నాన్న ఎవరో తెలియని ఆ పరిస్థితి, చుట్టూ వున్న లోకం చేసే అవహేళన, తిరస్కారం మళ్లీ ఈ బాబు ఎదుర్కోవడం నాకు ఇష్టం లేదు. మంచి తలితండ్రుల పెంపకంలో పెరిగిన పిల్లల ప్రపంచం ఎలా ఉంటుందో ఊహల్లోనే నాకు తెల్సు. దాన్ని నిజం చేసుకోవాలి. మొదటి సారి నిన్ను చూసినపుడే నా మనసులో ముద్రవేశావు. ముందే చెప్పాలను కొన్నా నన్ను స్వార్థపరుడిగా అనుకుంటావేమోనన్న జంకుతో ఇన్నాళ్లు చెప్పలేక పోయాను. చెప్పు ధారిణీ, నన్ను బాబుకి తండ్రిగా, నీ భర్తగా స్వీకరించగలవా?"

స్థాణువుగా నిలబడి పోయింది ధారిణి. తను వింటున్నది, కంటున్నది కల కాదు కదా. తన కంత అదృష్టం కూడానా! రఘు తనని పెళ్లి చేసుకొంటానని అంటున్నాడా!

నిద్రలో బాబు కెవ్వుమన్నాడు. ఆ కేకతో ఈ లోకంలోకి వచ్చింది. మంచం దగ్గర వెళ్లి బాబుని సముదాయించి నిద్రపుచ్చాడు రఘు. ఆ క్షణాన అతన్ని చూస్తుంటే ఎంతో హాయిగా అన్పించింది ధారిణికి. అంతవరకూ గుండెల్లో ఉన్న భారం అంతా ఎవరో చేత్తో తీసేసినట్లనిపించింది. బాబుని చెరోపక్కా పట్టుకొని నడిపిస్తూ...

"ధారిణీ! కలగంటున్నావా?"

ముఖం ముందు చిటికె వేశాడు.

"అవును బంగారు కలలో మునిగిపోయాను. మీరూ, నేను బాబుని స్వర్గంలో ఉన్న తోటలో చెరో ప్రక్క చేతిని పట్టుకొని నడిపిస్తున్నామట."

అర్థంకాని వాడిలా చూశాడు.

"అర్థం కాలేదా? ఇంత మొద్దావతారంతో జీవితమంతా ఎలా వేగను బాబూ?" అల్లరిగా నుదిటిని చేత్తో కొట్టుకొంది.

ఆమె మాటల్లోని భావం గ్రహించగానే అతని ముఖం సంతోషంతో వెలిగిపోయింది. ఒక్క ఉదుటున ఆమెని చేరి రెండు చేతుల్తో చుట్టేశాడు.

"థాంక్ యు డియర్!" మృదువుగా నుదుటి మీద పెదాలతో స్పృశిస్తూ అన్నాడు. ●


# వృత్తుల్లో హాస్యోక్తులు

## మీరు డాక్టరా? యాక్టరా? కాంట్రాక్టరా? టీచరా? లాయరా? ఇంజనీరా?

**మీ వృత్తి ఫార్మస్యూటికల్స్‌లోనా? బ్యూటీ పార్లర్‌లోనా? విమానాలలోనా? రైల్వే శాఖలోనా?**
**పోనీ... ఏదోక వృత్తి - ఎక్కడో ఒక చోట ఈ దేశంలో సవాలక్ష వృత్తుల్లో మీరూ ఉన్నారు కదా!**

అటువంటి మీరు మీ మీ వృత్తుల వాతావరణంలో తమాషాగా పుట్టుకు వచ్చిన హాస్య సందర్భాలను సరదా సరదా మాటల్లో క్లుప్తంగా రాసి పంపండి. మీ వృత్తిలో మాత్రమే తలెత్తిన సంఘటన కావాలి సుమా!

**1. రచన ఒక ఇన్‌లాండ్ కవరు మించి ఉండరాదు.**

**2. ప్రచురణకు ఎంచుకున్న రచనకు పారితోషికం ఉంటుంది.**

మీ రచనలను -
ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, ఎక్స్‌ప్రెస్ సెంటర్, లోయర్ టాంక్‌బండ్, దోమలగూడ, హైదరాబాదు - 500 029 చిరునామాకు పంపాలి.